వట్‌పల్లి : భాదిరాబాద్‌లో రంజాన్ వేడుకలు


కంది: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లింలు

అమీన్‌పూర్: ఈద్గాలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: తన నివాసంలో ముస్లింలతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

మునిపల్లి: పెద్దచెల్మెడలో చిన్నారుల ఆలింగనం

జోగిపేట: ఎస్సై అరుణ్‌కుమార్ శుభాకాంక్షలు

భక్తిశ్రద్ధలతో రంజాన్

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు.. ప్రముఖుల శుభాకాంక్షలు

ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను జిల్లా వ్యాప్తంగా గురువారం ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు రంజాన్ పవిత్రతను గురించి వివరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలు చోట్ల రంజాన్ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఏప్రిల్ 11

సంగారెడ్డి: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

జహీరాబాద్ ఈద్గాలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, గాలి అనిల్‌కుమార్

సిర్గాపూర్: శుభాకాంక్షలు చెబుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

న్యాల్‌కల్: ముస్లింలతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్

చౌటకూర్ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


రాయికోడ్: నాగ్వార్‌లో రంజాన్ వేడుకలు

గుమ్మడిదల: బొంతపల్లిలో మతపెద్ద సందేశం వినిపిస్తున్న ముస్లింలు

జిన్నారం: రంజాన్ వేడుకల్లో ఎంపీపీ రవీందర్‌గౌడ్

మల్లన్న బస్తీలో మార్కెట్ ప్రారంభం

వెజిటేబుల్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి

బొల్లారం, ఏప్రిల్ 11: బొల్లారం మున్సిపల్ పరిధిలోని మల్లన్న బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన వెజిటేబుల్ మార్కెట్‌ను మున్సిపల్ కౌన్సిలర్ చంద్రా రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. పారిశ్రా మికవాడలోని కార్మిక కుటుంబాలకు తాజా కూరగాయలను అం దుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలుదారు లకు సరసమైన ధరలకు విక్రయాలు చేప డుతూ అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి, కార్మిక నాయకులు వర ప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రాజశేఖర్ రెడ్డి, కృష్ణంరాజు, వెంకటయ్య, రాజ్‌గో పాల్, రవితేజ, దిగంబర్ భాస్కర్, సతీశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు పోస్టల్ బ్యాలెట్

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 11: పాత్రి కేయులకు లోక్‌సభ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు అవకాశం ఉన్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ప్రకటనలో తెలిపారు. అక్రిడి టేషన్ ఉన్న పాత్రికేయులు ఫారం 12డీ అవసరం ఉన్నవారు, అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీని డీపీఆర్వో కార్యాలయంలో అందిం చాలని సూచించారు. ఫారం 12డీని డీపీ ఆర్వో కార్యాలయంలో పొందాలని సూచిం చారు. ఈ నెల 15లోగా ఫారాన్ని సమర్పిం చాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే డీపీఆర్వో కార్యాలయం, ఎంసీఎంసీ సెంటర్ వద్ద సిబ్బంది సెలవు రోజుల్లోనూ అందుబాటులో ఉంటారని తెలిపారు. పాత్రికేయులు సహకరించాలని కోరారు.

వైభవంగా మల్లన్న జాతర

మల్లన్న జాతరలో పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్

జిన్నారం, ఏప్రిల్ 11: సోలక్‌పల్లి పంచా యతీ ఇమామ్‌నగర్‌లో గురువారం మల్లన్న జాతర వైభవంగా జరిగింది. జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ జాతరకు హాజరై స్థానిక నాయకులతో కలిసి మల్లన్నను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం జాతరలో నిర్వహించిన నాగవెల్లి కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే జాతరలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అనా ధిగా వస్తున్న మన ఆచారాలను కొనసా గిస్తూ భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అన్నారు. అనంతరం జాతర నిర్వాహకులు జడ్పీవైస్ చైర్మన్‌ను, ఇతర నాయకులను సన్మానించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్, ఖాజీపల్లి-మాదారం ఎంపీటీసీ భార్గవ్, ఊట్ల మాజీ సర్పంచ్ ఆంజనే యులు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కృష్ణ, పరమేశ్‌రెడ్డి, శాంతవర్మారెడ్డి, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో చిరుజల్లులు

కోహీర్, ఏప్రిల్ 11: వాతావరణంలో ఒక్కసారిగా మార్పు రావడంతో గురు వారం సాయంత్రం మండలంలోని కవేలి, కొత్తూర్ చింతల్‌ఘాట్, దిగ్వాల్, మద్రి, తదితర గ్రామాల్లో చిరుజల్లులు కురిశాయి. నల్లటి మబ్బులతో ఉదయం నుంచి వాతా వరణం చల్లబడింది. బుధవారం 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా గురువారం 33 డిగ్రీల వరకు కొనసాగింది. వారం రోజుల నుంచి ఉన్న ఉక్కపోత కొంతవరకు తగ్గడంతో ప్రజలకు ఎండ వేడిమి నుంచి తాత్కాలిక ఉపశమనం లభించింది.

ఆధ్యాత్మిక గురువుకు ఉగాది పురస్కారం

పురస్కారం అందుకుంటున్న తెలుగు భాషా పండితుడు జల్లిపల్లి బ్రహ్మం

గుమ్మడిదల, ఏప్రిల్ 11: ఆధ్యాత్మిక గురువు, తెలుగు భాషా పండితుడు జల్లిపల్లి బ్రహ్మమ్‌కు ఉగాది పురస్కారం అందజే శారు. బుధవారం రాత్రి బీహెచ్‌ఈఎల్‌లో జరిగిన క్రోధి నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని బీహెచ్‌ఈఎల్‌లో జరిగిన ఉగాది పంచాంగ శ్రవణం- కవి సమ్మేళ నంలో బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాషా పండితుడు జల్లి పల్లి బ్రహ్మం పాల్గొని కవిత వినిపించారు. సభికులను ఆ కవిత ఆకర్షించడంతో నిర్వా హకులు ఆయనకు ఉగాది పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు.

రామాలయంలో పూజలు

కోహీర్, ఏప్రిల్11: జహీరాబాద్ పట్ట ణంలోని రామ మందిరంలో క్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాదిని పురస్కరించు కొని శ్రీరామ నవమి వరకు రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గురువారం వేడుకల్లో భాగంగా జహీరాబాద్ పట్టణం లోని మాణిక్‌ప్రభు వీధికి చెందిన కళాకా రులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజన కీర్తనలు ఆలపించారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

బీఆర్ఎస్ ఆత్మూర్ అధ్యక్షుడిగా ఎన్నికైన అఫ్సర్‌తో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

న్యాల్‌కల్/కోహీర్, ఏప్రిల్ 11: బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని ఆత్మూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా అఫ్సర్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో జహీరా బాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న గాలి అని ల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అవ లంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానలపై ప్రజ లకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించి చైతన్య పర్చాలన్నారు. నాయ కులు నర్సింహారెడ్డి, సంగ్రాంపాటిల్, సయ్యద్ షకీల్‌హామద్, నీలయ్యగౌడ్, వసీం అప్రోజ్, రిజ్వాన్, సద్దాం పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

మంగాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

హత్నూర, ఏప్రిల్ 11: బీఆర్ఎస్ హత్నూర మండల ఎన్నికల సన్నాహక సమా వేశం శుక్రవారం దౌల్తాబాద్ ఎస్ఎస్ఆర్ గార్డె న్‌లో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వ హిస్తున్నామని హత్నూర ఎంపీపీ వావిలాల నర్సింహులు తెలిపారు. గురువారం మంగా పూర్‌లో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసం ఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలన్నారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాల న్నారు. సమావేశానికి మాజీమంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి హాజరవుతనానరని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉమ్మ న్నగారి దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు పాల్గొన్నారు.

నేడు గుంజోట్టికి మంత్రి రాక

న్యాల్‌కల్, ఏప్రిల్ 11: మండలంలోని గుంజోట్టి గ్రామానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రానున్నట్టు కాంగ్రె స్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి భాస్కర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశా నికి మంత్రితోపాటు జహీరాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్, పార్టీ ఎంపీ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్ తదితరులు రానున్నారన్నారు. సమావేశానికి ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

విజేతకు వెండి కడియం తొడుగుతున్న పోచాపూర్ గ్రామ పెద్దలు

కుస్తీ విజేతలకు వెండి కడియం బహూకరణ

సిర్గాపూర్, ఏప్రిల్ 11: పోచాపూర్ గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ ఉత్స వాల్లో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీల్లో పలు ప్రాంతాల నుంచి పహి ల్వాన్లు తరలివచ్చి తలపడ్డారు. గెలుపొం దిన వారికి బహుమతులు అందజేశారు. ఫైనల్ కుస్తీలో కామారెడ్డి జిల్లా బేగంపూ ర్‌కు చెందిన రాములు గెలుపొందగా, ఈయనకు 5 తులాల వెండి కడియాన్ని తొడిగారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇటికేపల్లిలో కొనసాగుతున్న సప్త భజన

రాయికోడ్, ఏప్రిల్ 11: మండల పరిధి లోని ఇటికేపల్లి గ్రామంలోని రామచంద్ర ఆలయంలో రెండు రోజులుగా సప్త భజన కార్యక్రమం కొనసాగుతున్నది. గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి భజన చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ విఠమ్మ కిష్టారెడ్డి, ఎంపీటీసీ పండరీనాథ్ ఉన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

రాష్ట్ర టీఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ రమణకుమార్

లింగంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న రమణకుమార్

మునిపల్లి, ఏప్రిల్ 11: గురుకుల పాఠశా లల్లో చదువుతున్న విద్యార్థులకు రుచికర మైన భోజనం పెట్టాలని తెలంగాణ రాష్ట్ర టీఆ ర్ఈఐ సొసైటీ సెక్రటరీ సీహెచ్.రమణకు మార్ ఆదేశించారు. గురువారం మండలం లోని లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశా లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. హాస్టల్‌లో ఎలాంటి సమస్యలున్నా తీసుకొని పరిష్కరించాల న్నారు. అనంతరం విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ ఇన్‌చార్జిని కలిసిన నేతలు

అందోల్, ఏప్రిల్ 11: కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ చార్జి దీపదాస్‌మున్షీని గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టుపల్లి రమేశ్, తది తరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైద రాబాద్‌లో దీపదాస్‌ను కలిసిన నాయకులు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అంద జేశారు. జహీరాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఆమె సూచించినట్లు రమేశ్ తెలిపారు. శక్తివంచన లేకుండా గెలుపునకు కృషి చేస్తామ ని చెప్పినట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ ఇన్‌చార్జితో గట్టుపల్లి రమేశ్

పూలే అడుగుజాడల్లో నడవాలి

జ్యోతి బాపూలే సేవలు మరువలేనివని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభా కర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గల పూలే విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో పూలే విగ్రహా నికి, సీపీఎం ఆధ్వర్యంలో పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అలాగే జిల్లాలోని గ్రామాలు, పట్ట ణాల్లో జ్యోతిరావు పూలేకు ఘన నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఏప్రిల్ 11

సంగారెడ్డి: జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

వట్‌పల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటకూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

అందోల్: జోగిపేటలో జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్: పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

జహీరాబాద్‌లో బంజారా ఎంప్లాయీస్

అమీన్‌పూర్: పూలే జయంతి సభలో మున్సిపల్ చైర్మన్


రామచంద్రాపురం: నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

జిన్నారం: మాదారంలో నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యార్థినులకు బెల్టుల ప్రదానం

అందోల్, ఏప్రిల్ 11: పీఎంశ్రీ పథకంలో అందోల్ గురుకుల పాఠశాలలో మూడు నెల లుగా విద్యార్థినులకు నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 250 మంది విద్యార్థినులకు బెల్టులు అందజేసినట్లు ప్రిన్సిపాల్ సాయిలత గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహి ళల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ అవసరమ న్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 500 మంది విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వ గా, 250 మందికి బెల్టులు ప్రదానం చేశామ న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్లు, పోచయ్య, శ్రీనివాస్, మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్ స్‌లో బెల్టులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థినులు